VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 8 సంచిక : 334

పేజీలు : 6 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

బుధవారం 16 ఏప్రిల్ 2025



## బదిలీ అయిన న్యాయమూర్తులకు సన్మానం





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** న్యాయమూర్తులు బదిలీ అయిన సందర్భంగా మచిలీపట్నం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి. అరుణ సారిక, మొదటి అదనపు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చిన్నంశెట్టి రాజు,10 వ అదనపు జిల్లా న్యాయమూర్తి. చిన బాబు లకు జరిగిన వీడ్కోలు సభలో న్యాయవాదుల గుమస్తాల సంఘం ఆధ్వర్యంలో న్యాయమూర్తులకు పూల బొకేలు ఇచ్చి వారి సేవల్ని గుర్తుచేసుకున్న న్యాయవాదుల గుమస్తాల సంఘం నాయకులు, పి. వి. ఫణి కుమార్, బి .గోపికృష్ణ, కె. ఈ. రామాంజనేయులు తదితరులు.

# కృష్ణాజిల్లా న్యాయ వ్యవస్థలో పనిచేయటం అదృష్టం..

### ● వీడ్కోలు సభలో కృష్ణా జిల్లా జడ్జి , అదనపు జిల్లా జడ్జిలు







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఎంతో పురాతనమైన మచిలీపట్నం బార్ అసోసియేషన్ తో అనుసంధానమైన కృష్ణా జిల్లా కోర్టులో జిల్లా మూడు సంవత్సరాలు పనిచేయటం తన అదృష్టంగా భావిస్తున్నట్టు కృష్ణా జిల్లా జడ్జి ఎస్. అరుణాసారిక అన్నారు. మచిలీపట్నం అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బదిలీపై చిత్తూరు జిల్లా జడ్జిగా వెళ్తున్న కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక విశాఖపట్నం జిల్లా జడ్జిగా బదిలీ అయిన కృష్ణాజిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి చిన్నంశెట్టి రాజు, కృష్ణా జిల్లా పదవ అదనపు జిల్లా జడ్జి సరికొండ చిన్న బాబుకు మచిలీపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వీడ్కోలు సభ బార్ అసోసియేషన్ హాల్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి అరుణ సారిక మాట్లాడుతూ మచిలీపట్నంలో ఎంతో అనుభవం కలిగిన కలిగిన న్యాయవాదులు ఉన్నారని ఎందరో న్యాయమూర్తులుగా ఎదిగారు అని మచిలీపట్నం బార్ అసోసియేషన్ రాష్ట్రంలోనే గుర్తింపు పొందిందని అన్నారు. తన సర్వీసులో మచిలీపట్నం లో చేసిన పదవీకాలం తీపి గుర్తుగా మిగిలిపోతుందని అన్నారు. తన పదవి కాలంలో కేసులు పరిష్కారం కోసం కృషి చేసిన సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

**కృష్ణాజిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి..** చిన్నం శెట్టి రాజు



మాట్లాడుతూ కృష్ణాజిల్లాతో తనకి ఎక్కువ అనుబంధం ఉందని తన 27 సంవత్సరాల సర్వీసులో 14 సంవత్సరాలు కృష్ణా జిల్లాలో వివిధ హొదాలలో న్యాయమూర్తిగా పనిచేయడం జరిగిందని తెలియజేశారు. న్యాయమూర్తులు న్యాయవాదులు సంయుక్తంగా పనిచేసి కక్షిదారులకు సత్వర న్యాయం అందించడంలో ముందుండాలని అన్నారు. పదవ అదనపు జిల్లా జడ్జి సరికొండ చినబాబు మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులు మారుస్తున్న న్యాయ వ్యవస్థ ప్రక్రియ కి అనుగుణంగా తమ వృత్తిని కొనసాగించాలని, సత్వర కేసులు పరిష్కారం కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బూరగడ్డ అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన సభలో న్యాయమూర్తులు ముగ్గురిని మచిలీపట్నం బార్ అసోసియేషన్ తరుపున ఘనంగా సన్మానించారు. సీనియర్ న్యాయవాదులు, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పరసా మధుసూదన రావు, ఏ. సత్యనారాయణ, సిరివిశెట్టి నగధర్నాథ్, సింగలూరి శాంతి ప్రసాద్, మహమ్మద్ రఫీ, మాజీ ప్రభుత్వా న్యాయవాది అజ్మతునిసా, కొండపల్లి వేణు న్యాయమూర్తులు గురించి ప్రసంగించి వారి పదవీకాలంలో మచిలీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు కక్షి దారులు సంతృప్తికరంగా ఉన్నారని అన్నారు. కేసులు విచారణలో న్యాయమూర్తులు తరగతి పరిష్కారం చేశారని అన్నారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ సభ్యుడు లంకిశెట్టి సాయి ఫణి సంతోష్ ఇటీవల అమెరికాలో “మాస్టర్ ఆఫ్ లా” పూర్తి చేసుకున్న సందర్భంగా మచిలీపట్నం బార్ అసోసియేషన్ తరపున బార్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.ఎస్. ఎస్. సాయిబాబు కార్యవర్గ సభ్యులు పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది న్యాయవాదుల గుమస్తాల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ..







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్య అండ్ సన్స్ పక్క వీధిలో మజ్జిగ పంపిణీ చేశారు

# జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జలవనరులు, ఆర్డబ్ల్యూ ఎస్, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమావేశం..



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఈ వేసవిలో జిల్లాలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈనెల 16వ తేదీన ప్రకాశం బ్యారేజీ నుండి కాలువలకు నీటిని వదలాలని, ఒక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం జిల్లాలోని అన్ని సమ్మర్ స్టోరేజ్ చెరువులను పూర్తిగా నింపుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జలవనరులు, ఆర్డబ్ల్యూ ఎస్, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో తాగునీటి స్థితిగతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వేసవిలో ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటికి కొరత రాకుండా జిల్లాలోని 266 సమ్మర్ స్టోరేజ్ చెరువులను పూర్తిగా నింపాలన్నారు. కాలువ చివర్లో ఉన్న సమ్మర్ స్టోరేజ్ చెరువులను ముందుగా నింపాలన్నారు. నీటిని నింపుకొనుటకు అవసరమైన పైపులు, మోటార్లు, ఆయిల్స్ తదితర సామాగ్రి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక చుక్క నీరు కూడా చేపల చెరువులకు పోకుండా గట్టి నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్, పంచాయత్ రాజ్, జలవనరులు, మత్స్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎక్కడ మంచినీటికి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా నీటిని దారి మళ్ళిస్తే వెంటనే మోటార్లను స్వాధీనం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో ఏమాత్రం జాప్యం చేయడం కానీ,రాజీ పడడం కానీ చేయరాదని హెచ్చరించారు. కార్యాలయాల్లో కంట్రోల్ విభాగాలను ఏర్పాటు చేసి తాగునీటి సమస్యలు లేకుండా పర్యవేక్షించాలన్నారు. బందరులో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు అన్ని పూర్తిగా నింపుకోవడం జరిగిందన్నారు. జిల్లాలోని ఏ చెరువులో ఏ తేదీన నీటితో నింపారు, నిలువ సామర్థ్యము, నీరు ఎన్ని రోజులు వరకు సరిపోయాయో వాటి వివరాలు అందజేయాలన్నారు. ఏ చెరువులో పూడికలు తొలగించాలో వాటి వివరాలను అందజేస్తే ఉపాధి హామీ పథకం కింద పూడికల తొలగింపు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రకాశం బ్యారేజీ నుండి నీరు వదిలితే 3 రోజులకు మచిలీపట్నం చేరుకుంటాయని జలవనరుల శాఖ అధికారులు కలెక్టర్కు వివరించారు ఈ సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ ఈ మోహన్ రావు , ఈఈలు ఆంజనేయ ప్రసాదు, రవి కిరణ్, కిరణ్ ,ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నటరాజు, డిపిఓ అరుణ, మచిలీపట్నం, పెడన,గుడివాడ, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, గోపాలరావు, శ్రీనివాసరావు, భవానీ ప్రసాద్ పలువురు డి ఈ ఈ లు పాల్గొన్నారు కోర్టు కేసుల పరిష్కారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించాలన్నారు. సకాలంలో వఖాలతులు కౌంటర్లు దాఖలు చేయాలన్నారు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కార్యాలయాలలో ఉన్న ఎలక్ట్రానిక్ వృధా సామాగ్రిని విక్రయించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

## కర్లపాటి ట్రస్ట్ వితరణ

**జగ్గయ్యపేట,కలంకౌంటర్ :** గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కాకాని నగర్ కి చెందిన పెరుమాళ్ళ దుర్గాప్రసాద్ ను స్థానిక స్వచ్ఛంద సంస్థ కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘ చీఫ్ ఆర్గనైజర్ కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మంగళవారం పరామర్శించారు. కర్లపాటి ట్రస్ట్ ఆర్యవైశ్య సంఘ సభ్యుల సహకారంతో 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేశారు. పిల్లలకు విద్యను కొనసాగించాలని సూచించారు. అధైర్యానికి గురి కాకూడదని హితవు పలికారు. కుటుంబాన్ని ఆదుకోవాలని దాతలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ...






**మచిలీపట్నం,కలంకౌంటర్ :** వాసవి క్లబ్ ఆద్వర్యంలో మజ్జిగ పంపిణీ ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్.ఈ కార్యక్రమంలో ఎండూరి సురేష్,అన్నం అశోక్, జయవరపు ప్రసాద్, వేముల శ్రీను, తమ్మన పవన్,అనిరుద్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర గిరిజన వర్సిటీ నిర్మాణ పూర్తికి సహకారం : సీఎం చంద్రబాబు

### ● ముఖ్యమంత్రిని కలిసిన వర్సిటీ వీసీ, అధికారులు



**అమరావతి, కలంకౌంటర్ :** విజయనగరం జిల్లా మెంటాడ మండలం కుంటినవలసలో నిర్మాణమవుతోన్న కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం సత్వర పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా సహకరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయ వీసి ప్రొఫెసర్ టీ.వీ. కట్టిమణి, డీన్ ప్రొఫెసర్ ఎం.శరత్ సీఎం చంద్రబాబును మంగళవారం సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వర్సిటీ నిర్మాణ పనులు, అక్కడి స్థితిగతులపై వారితో సీఎం చంద్రబాబు మాట్లాడారు. గిరిజన వర్సిటీ నిర్మాణానికి కేంద్రం రూ.800 కోట్లు కేటాయించగా, వాటిలో రూ.340 కోట్లు ఇప్పటికే విడుదల అయ్యాయి. మెత్తం 561 ఎకరాల వర్సిటీ ప్రాంగణంలో అడ్మిన్ బిల్డింగ్‌తో పాటు వసతి భవనాలు, అకడమిక్ బ్లాక్స్ నిర్మిస్తున్నారు. ఈ పనులు వేగవంతం చేయాలని వీసికి సీఎం సూచించారు. ఏడాదిలోగా అన్ని నిర్మాణాలు పూర్తి చేసి....భవనాలను అందుబాటులోకి తేవాలని అన్నారు. నిర్మాణాల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వ పరంగా పూర్తిగా సహకరిస్తామని సీఎం చెప్పారు. వర్సిటీకి అవసరమైన తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, అప్రోచ్ రోడ్ వంటి పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని సీఎం హామీ ఇచ్చారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సత్వరం కార్యాచరణ చేపట్టాలని సమావేశంలోనే సంబంధిత అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు. వర్సిటీకి రెండు కి.మీ మేర అప్రోచ్ రోడ్ పనులు పూర్తి చేస్తే తమకు సౌకర్యవంతంగా ఉంటుందని వీసి చెప్పగా...ఆ పనులు వెంటనే ప్రారంభిస్తామని సీఎం అన్నారు. 100 మంది టీచింగ్ స్టాఫ్ అవసరం ఉండగా...ప్రస్తుతం కేవలం 18 మంది మాత్రమే ఉన్నారని వర్సిటి అధికారులు తెలిపారు. సిబ్బందిని మరింత పెంచాల్సిందిగా కోరుతూ ప్రధానికి లేఖ రాస్తానని సీఎం తెలిపారు. మే నెలలో నిర్వహించే యూనివర్సిటీ స్నాతకోత్సవానికి రావాల్సిందిగా రాష్ట్రం నుంచి కూడా కోరుతూ ప్రధానికి లేఖ రాస్తామని వర్సిటీ అధికారులతో సీఎం చంద్రబాబు అన్నారు. 2018లో నాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కాగా అప్పటి నుంచి అద్దె భవనాల్లో క్లాసులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం వర్సిటీని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల పనులు జరగలేదు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వర్సిటీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టిపెట్టింది. ప్రస్తుతం ఈ యూనివర్సిటీలో 600 మంది విద్యార్థులు వివిధ కోర్సులను అభ్యసిస్తున్నారు. సొంత భవనాలు పూర్తి అయితే విద్యార్థుల సంఖ్య మరింత పెరుగుతుందని....నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. కొలువులు సాధన, నైపుణ్యం పెంచేలా బోధన ఉండేలా చూడాలని సీఎం వర్సిటీ అధికారులను కోరారు. ప్రస్తుత పరిశ్రమ, సమాజ అవసరాలకు అనుగుణంగా కోర్సులను అందించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## భూభారతి పోర్టల్‌ను ప్రారంభించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు చేయనున్న ప్రభుత్వం
- జూన్ 2 నాటికి తెలంగాణ వ్యాప్తంగా పూర్తి స్థాయిలో అమలు
- ధరణిని పక్కన పడేశామన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**తెలంగాణ, కలంకౌంటర్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ‘భూభారతి’ పోర్టల్‌ను ప్రారంభించారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ‘భూభారతి’ పోర్టల్‌ను ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు చేయనున్నారు. జూన్ 2వ తేదీ నాటికి తెలంగాణ వ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. మూడు మండలాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టి ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించి, అవసరమైతే తగిన మార్పులు చేయనుంది. ప్రజల నుంచి వచ్చే స్పందనను బట్టి పోర్టల్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తారు. పోర్టల్ ప్రారంభోత్సవం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా లేదని అన్నారు. అందుకే దానిని పక్కన పెట్టేశామని అన్నారు. ధరణి పోర్టల్‌ను దొరలకు, భూస్వాములకు అనుకూలంగా రూపొందించారని అన్నారు. ధరణి అరాచకాల ఫలితం గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కనిపించిందని మంత్రి అన్నారు. తాము ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడేలా భూభారతిని తీసుకువచ్చామని వెల్లడించారు. కలెక్టర్ వద్ద ఉన్న అధికారాలను వికేంద్రీకరణ చేశామని అన్నారు. వివిధ రాష్ట్రాల్లోని భూ చట్టాలను అధ్యయనం చేసి ఉత్తమ చట్టం రూపొందించినట్లు మంత్రి తెలిపారు.

## జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన పిటిసి డిఎస్పీ.




**ఒంగోలు, కలంకౌంటర్ :** సాధారణ బదిలీలో భాగంగా ఒంగోలు పోలీస్ ట్రైనింగ్ కాలేజీ కు నూతన డిఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన యం.బాలసుందరరావు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్పీకి జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాజధాని పనుల కోసం గ్రావెల్ కొండలను పరిశీలించిన మంత్రి





**అమరావతి,కలంకౌంటర్ :** అమరావతిలో మరోసారి భూసమీకరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు మంత్రి నారాయణ.ఐదువేల ఎకరాల్లో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేయాలని సీఎం చంద్రబాబు నిర్నయించారని,దానికోసం భూమి అవసరం ఉందన్నారు..అయితే ల్యాండ్ ఎక్విజిషన్ ద్వారా భూములు తీసుకుంటే రైతులు నష్టపోతారనే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యేలు తన దృష్టికి తీసుకువచ్చినట్లు మంత్రి చెప్పారు..రాజధానిలోని అనంతవరంలో గ్రావెల్ క్వారీలను మంత్రి నారాయణ పరిశీలించారు..ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.. మంగళగిరి, తాడేపల్లి,గుంటూరు,విజయవాడను కలిపి త్వరలో మెగాసిటీ ఏర్పాటుచేయాలనే ఆలోచనతో సీఎం ఉన్నారని మంత్రి తెలిపారు... అందుకే అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించినట్లు మంత్రి నారాయణ చెప్పారు. ల్యాండ్ ఎక్విజిషన్ ద్వారా భూములు తీసుకుంటే కేవలం రిజిస్ట్రేషన్ ధరలో రెండున్నర రెట్లు మాత్రమే ఎక్కువ వస్తుందని,.అలా కాకుండా ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకుంటే రైతులకు ప్రయోజనం ఉంటుందన్నారు..రైతులు కూడా ల్యాండ్ పూలింగ్ ను కోరుకుంటున్నారని అన్నారు.భూసమీకరణ ద్వారా ఎయిర్ పోర్ట్ కోసం ముప్పై వేల ఎకరాలు సమీకరించాల్సి ఉంటుందన్నారు.వీటిలో రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వగా మిగిలిన భూముల్లో రోడ్లు,డ్రైయిన్లు,ఇతర మౌలిక వసతుల కోసం మరికొన్ని వేల ఎకరాలు అవసరం ఉంటుందన్నారు.ఇవన్నీ పోగా ఇంకా ఐదువేల ఎకరాలు మాత్రమే మిగులుతుందన్నారు.అందుకే ల్యాండ్ పూలింగ్ ద్వారా ఎక్కువ భూమి తీసుకోవాల్సి ఉంటుందన్నారు.అయినప్పటికీ ప్రస్తుతం ఎయిర్ పోర్ట్ విషయంలో భూసమీకరణ లేదా భూసేకరణ అనేది ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసారు.అమరావతి నిర్మాణం కోసం 2015లో కేవలం 58 రోజుల్లోనే రైతులు స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలు భూమిని పూలింగ్ ద్వారా ఇచ్చారనే విషయాన్ని మంత్రి గుర్తు చేసారు.

**గత ప్రభుత్వ నిర్ణయంతోనే అమరావతి నిర్మాణ పనులు ఆలస్యం..** గత ప్రభుత్వం రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడిందని మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేసారు.పనులు మధ్యలో నిలిపివేసిన నాటి ప్రభుత్వం. అప్పటి టెండర్లను కూడా రద్దు చేయకపోవడంతో న్యాయ సమస్యలు రాకుండా వాటినన్నింటిని పరిష్కరించాల్సి వచ్చింది.దీనికోసం 8 నెలల సమయం పట్టిందన్నారు.అయితే ప్రస్తుతం రాజధానిలో పనులు ప్రారంభమయినట్లు మంత్రి తెలిపారు...మొత్తం 68 పనులకు సంబంధించి 42360 కోట్ల విలువైన పనులకు టెండర్లు పూర్తయ్యాయి.ఈ పనులన్నీ ఇప్పటికే ప్రారంభం అయ్యాయి.నిర్మాణానికి సంబంధించి అవసరమైన గ్రావెల్ కోసం గనుల శాఖ 851 ఎకరాలు సీఆర్డీయే కు కేటాయించిందన్నారు మంత్రి నారాయణ.గతంలో అనంతవరం కొండను సీఆర్డీయే కు కేటాయించారని,అయితే గత ప్రభుత్వంలో 8 మీటర్ల లోతు వరకూ తవ్వేశారని అన్నారు.అయితే డ్రోన్ సర్వే ద్వారా ఎంత లోతు వరకూ తవ్వారనే దానిపై స్పష్టత తీసుకుంటామన్నారు.ఇక్కడ ఖాళీగా ఉన్న భూమిని కూడా ఏదొక అవసరానికి ఉపయోగించాలని చూస్తున్నామన్నారు.

**మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి..** రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్నాయన్నారు మంత్రి నారాయణ...ఒక నిర్దిష్ట కాలపరిమితితో పనులు పూర్తి చేసేలా ముందుకెళ్తున్నామన్నారు...ఏడాదిలో అధికారుల నివాస భవనాలు పూర్తి చేస్తామన్నారు...ఏడాదిన్నరలో ట్రంక్ రోడ్లు,రెండున్నరేళ్లలో లేఅవుట్ రోడ్లు, మూడేళ్లలో ఐకానిక్ భవనాలు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు.







సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం.

–అమరావతి,కలంకౌంటర్ :

# 'మన చంద్రన్న- అభివృద్ధి-సంక్షేమ విజనరీ' పుస్తకం ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

- టీడీపీ సీనియర్ నేత టీడీ జనార్ధన్ రూపొందించిన మన చంద్రన్న పుస్తకం
- 700 అంశాలతో పాకెట్ సైజ్ పుస్తకం రూపకల్పన

**అమరాతి,కలంకౌంటర్ :** 'మన చంద్రన్న అభివృద్ధి–సంక్షేమ విజనరీ' పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ టీ.డీ జనార్ధన్ రూపొందించిన ఈ పుస్తకాన్ని మంగళవారం సచివాలయంలో సీఎం ఆవిష్కరించారు. చంద్రబాబు బాల్యం, విద్యాభ్యాసం, యూనివర్సిటీలో విద్యార్థి నాయకుడిగా పోషించిన పాత్ర, రాజకీయ అరంగ్రేటం వంటి అంశాలు చిత్రాలతో కూడిన పుస్తకాన్ని రూపొందించారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసిన సేవలను ఈ పుస్తకంలో ప్రస్తావించారు. మొదటిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం, కేంద్ర ప్రభుత్వాల ఏర్పాటులో పోషించిన పాత్రను గురించి పొందుపరిచారు. అలిపిరిలో బాంబు ఘటన, వస్తున్నా మీకోసం పాదయాత్ర, ప్రజా పోరాటాలను గురించి వివరించారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తీసుకొచ్చిన పబ్లిక్ పాలసీలు ఉమ్మడి ఏపీలో ఏ విధంగా ప్రభావం చూపించాయి, దేశంలో ఎటువంటి ముద్ర వేశాయో పుస్తకంలో వివరించారు.



వ్యవసాయాభివృద్ధి, నదుల అనుసంధానం ఇలా 700 అంశాలతో పాకెట్ సైజ్ పుస్తకాన్ని రూపొందించారు.

# అమ్మవారికి బంగారు ఆభరణం సమర్పణ





**ఇంద్రకీలాద్రి,కలంకౌంటర్ :** శ్రీ కనక దుర్గమ్మ వారికి లండన్ లో స్థిరపడిన తెలుగు కుటుంబమునకు చెందిన వి. సీతారామిరెడ్డి పేరిట 30.500మిల్లీ గ్రాముల తూకం గల బంగారు – నక్లేస్ ను వారి కుటుంబ సభ్యులు సమర్పించారు. దాత కుటుంబ సభ్యులు దేవస్థానంకు విచ్చేసి ఆభరణం అందించారు. ఈ సందర్భంగా దాత కుటుంబీకులకు శ్రీ అమ్మవారి దర్శనం, ఆశీర్వచనం ఏర్పాటు చేసి, చిత్రపటం, ప్రసాదాలను దేవస్థానం నుండి అందించారు.

# శ్రీవారి ప్రసాదాల నాణ్యతపై ఎల్వీ సుబ్రహ్మణ్యం ప్రశంసలు

- తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మాజీ ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం.
- టీటీడీ ప్రసాదాల నాణ్యత, రుచి గణనీయంగా మెరుగుపడ్డాయని కొనియాడారు.
- ప్రత్యేకించి లడ్డూ ప్రసాదం నాణ్యతపై ప్రత్యేక ప్రశంస.
- ప్రసాదాల నాణ్యత పెంపునకు కృషి చేస్తున్న అధికారులకు అభినందనలు.
- గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ సేవలను స్మరించుకున్న వైనం.

**తిరుపతి,కలంకౌంటర్ :** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో భక్తులకు అందిస్తున్న ప్రసాదాల నాణ్యత, రుచి ఇటీవల కాలంలో ఎంతో మెరుగుపడిందని మాజీ ఐఏఎస్ అధికారి, రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం ప్రశంసించారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. స్వామివారి దర్శనం అద్భుతంగా జరిగిందని తెలిపిన ఎల్వీ సుబ్రహ్మణ్యం, తిరుమలలో లభిస్తున్న ప్రసాదాల నాణ్యతలో వచ్చిన మార్పును ప్రత్యేకంగా ప్రస్తావించారు. ముఖ్యంగా లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచి ఎంతో పెరిగిందని, ఈ మార్పు భక్తులకు సంతోషాన్నిస్తోందని అన్నారు. ప్రసాదాల నాణ్యత పెంపునకు, భక్తిశ్రద్ధలతో వాటిని అందించడానికి కృషి చేస్తున్న టీటీడీ అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భక్తులకు నాణ్యమైన




ప్రసాదాలు అందించడం స్వామివారి సేవలో భాగమని, అది ప్రస్తుతం చక్కగా జరుగుతున్నందుకు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంతకు ముందు రోజు తిరుపతిలో జరిగిన ప్రముఖ వాగ్గేయకారులు, స్వర్గీయ గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ సంస్మరణ సభకు హాజరైనట్లు ఎల్వీ సుబ్రహ్మణ్యం తెలిపారు. స్వామివారి అనుగ్రహంతో ఒక సామాన్య భక్తుడు ఎంత గొప్ప గాయకుడిగా, సంగీతకారుడిగా ఎదిగారో బాలకృష్ణ ప్రసాద్ జీవితం నిదర్శనమని అన్నారు. వందలాది అన్నమయ్య కీర్తనలకు ఆయన స్వరకల్పన చేసి భక్తులకు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. తిరుమల క్షేత్రానికి విచ్చేసే భక్తులందరూ క్రమశిక్షణతో స్వామివారిని దర్శించుకొని, ఆశీస్సులు పొందాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. క్షేత్ర పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు.

# గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహిద్దాం - కమిషనర్ ఎన్ మౌర్య





**తిరుపతి,కలంకౌంటర్ :** తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరను అద్భుతంగా నిర్వహించేందుకు అందరూ కలసికట్టుగా పని చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం తాతయ్యగుంట గంగమ్మ గుడిలో జాతరకు చేయాల్సిన ఏర్పాట్లపై డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, అన్ని విభాగాల అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. గతంలో ఏర్పాట్లు, ప్రస్తుతం చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తాతయ్యగుంట గంగమ్మ జాతర వైశిష్ట్యానికి తగ్గట్టుగా అన్ని ఏర్పాట్లు ఏర్పాట్లు చేసేందుకు అధికారులు, సిబ్బంది ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. నగరపాలక సంస్థ తరపున చేయాల్సిన అన్ని ఏర్పాట్లను పరిశీలించాలని అన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు సరఫరా చేయాలని, వాహనాలు పార్కింగ్, క్యూ లైన్ల ఏర్పాటు, భక్తులు పొంగళ్ళు పెట్టుకునేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులు అన్ని ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అలాగే భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అన్నారు. కమిషనర్ వెంట తాతయ్య గుంట గంగమ్మ గుడి ఈఓ జయకుమార్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్ , డి.ఈ రాజు, ఏసిపి బాలాజీ, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, రవి, సర్వేయర్ కోటేశ్వర రావు,శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

# మతకలహాలు సృష్టించాలన్నదే వైసీపీ కుట్ర : హోంమంత్రి వంగలపూడి అనిత

- గతంలో పింక్ డైమండ్‌పైనా ఇలాగే దుష్ప్రచారం
- పాస్టర్ ప్రవీణ్ మృతిపైనా తప్పుడు ప్రచారం
- టీటీడీపై బురదజల్లేందుకు నిత్యం విషప్రచారం
- శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు కుయుక్తులు
- తిరుపతి లడ్డూ విషయంలో సిట్ విచారణ పూర్తి చేయగానే బాధ్యులపై చర్యలు
- మంత్రి మండలి సమావేశం అనంతరం మీడియాతో హోంమంత్రి అనిత

**అమరావతి,కలంకౌంటర్ :** మత కలహాలు సృష్టించడమే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతోందని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు కుయుక్తులకు దిగుతోందని ఆమె స్పష్టం చేశారు. అందులో భాగంగానే పాస్టర్ ప్రవీణ్ ప్రమాదంలో మృతి చెందినా హత్యగా చిత్రీకరించేందుకు తప్పుడు ప్రచారం చేశారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంపై బురదజల్లేందుకు నిత్యం విషప్రచారం చేస్తున్నారన్నారు. గతంలో పింక్ డైమండ్‌పైనా ఇలాగే దుష్ప్రచారం చేసిన విషయాన్ని హోంమంత్రి అనిత ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ స్వయంగా పింక్ డైమండ్ లేదని తేల్చి చెప్పినా విషప్రచారం చేశారని హోంమంత్రి పేర్కొన్నారు. ఇటీవల నరసన్నపేటలోని ఆలయ సమీపంలో జీసస్ వాక్యాలు రాయించడం..చర్చి దగ్గర జై శ్రీరామ్ అని రాయించడం వైసీపీ కుట్రే అన్నారు. తిరుమల అనేది పవిత్ర స్థలం..సున్నితమైన అంశమైనందున వైఎస్ఆర్సీపీ నాయకులు టీటీడీ కేంద్రంగా విష ప్రచారాలు చేస్తున్నారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్‌గా గతంలో పనిచేసిన వ్యక్తి అయి ఉండి కూడా రాజకీయాలు చేస్తుండడం దుర్మార్గమన్నారు. టీటీడీ, గోశాలపై ఈవో శ్యామలారావు నిజాలు వెల్లడించారన్నారు. టీటీడీపై బురదజల్లి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలనే ప్రయత్నాలు సాగనివ్వబోమన్నారు. తిరుపతి లడ్డూ విషయంలో సిట్ విచారణ పూర్తి చేస్తామన్నారు. నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. తప్పు చేసిన వారు తప్పించుకోలేరు..శిక్ష అనుభవించక తప్పదని హోంమంత్రి తెలిపారు. అనంతపురం హెలికాప్టర్ ఘటనపైనా అలాగే అబద్ధాలు చెప్పి అసత్య కథనాలు రాశారని హోంమంత్రి స్పష్టం చేశారు. 1100 మందితో




జగన్ మోహన్ రెడ్డికి భద్రత కల్పించామని తాను చెబితే బలగాల మోహరింపు అని సాక్షి రాసిన ఉదంతాన్ని ఉదహరించారు. జగన్ లాంటి ఒక క్రిమినల్ రాజకీయాల్లో ఉంటే ఎలా ఉంటుందనడానికి జరుగుతున్న పరిణామాలే నిదర్శనన్నారు. జగన్ గ్యాంగ్ అరాచకాలను ఎదుర్కొని నిజాలు ప్రజల ముందుంచేందుకు అప్రమత్తంగా ఉన్నామన్నారు. ఫ్యాక్షన్, నక్సలైట్ల సమస్యను ప్రక్షాళన చేసిన చంద్రబాబునాయుడుకు మతఘర్షణలు అణచం పెద్ద విషయం కాదని హోంమంత్రి అనిత అన్నారు. షెడ్యూల్డ్ కులాల ఉపవర్గీకరణను మంత్రి మండలి ఆమోదించినట్లు హోంమంత్రి అనిత వెల్లడించారు. సమాన, స్వేచ్ఛ హక్కులు, అవకాశాలను కల్పించమే ప్రభుత్వం లక్ష్యమన్నారు. రెల్లి కులస్థులకు కూడా ఒక శాతం రిజర్వేషన్ కల్పించినట్లు పేర్కొన్నారు. అన్ని ఉపకులాలకు సమాన అవకాశాలు కల్పించడం కోసం 2011 జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కొత్త జనాభా లెక్కలు వస్తే తదనుగుణంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. పవన్ కళ్యాణ్ పర్యటన వల్ల విద్యార్థులు జేఈఈ మెయిన్స్ హాజరుకాలేకపోవడం అన్నది ఆరోపణ మాత్రమేనని మరోసారి హోంమంత్రి అనిత మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. విద్యార్థుల సెల్ ఫోన్‌లను ట్రాక్ చేసి, టవర్ డంప్ తో వాస్తవాలను ఆధారాలతో సహా విశాఖ సీపీ బాగ్చి తేల్చారన్నారు. ఎక్కడ ఏ నేరం జరిగినా గంటల్లోనే నిందితులను పట్టుకుంటున్నట్లు హోంమంత్రి స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే నేరాలు పెరగలేదని , హైటెక్నాలజీ సాయంతో నేరస్తులను పట్టుకునే సమయం చాలా తగ్గిందన్నారు.

# హైస్కూలు విశిష్టత తెలిపే బ్రోచర్‌ను ఆవిష్కరించిన డీఎస్ఈవో సుబ్బారావు

**విజయవాడ రూరల్,కలంకౌంటర్ :** నున్న జిల్లా పరిషత్ హైస్కూల్ (జెడ్పీహెచ్ఎస్) విజయగాథలు, ప్రశంసలు, విజయాలు తెలిపే చైతన్యవంతమైన, బహుళ వర్ణాల బ్రోచర్‌ను ఎన్టీఆర్ జిల్లా పాఠశాల విద్యా అధికారి (డీఎస్ఈవో) యువీ సుబ్బారావు మంగళవారం ఆవిష్కరించారు. విద్యావేత్తలు, క్రీడలు, పాఠ్యేతర కార్యకలాపాలలో పాఠశాల విశిష్టత, సమగ్ర విద్యార్థుల అభివృద్ధికి దాని నిబద్ధతను ప్రతిబింభించేలా బ్రోచర్‌ను ముద్రించారు. నున్న హైస్కూల్లో 2025–26 విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదును గణనీయంగా పెంచే లక్ష్యంతో చేపట్టిన 'బడి బాటా' కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను




ఆకర్షించేందుకు ప్రత్యేకంగా బ్రోచర్‌ను రూపొందించారు. విజయవాడ లోని విజయవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) ఆవరణలోని డీఎస్ఈవో కార్యాలయంలో ఈ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్ఇఒ యువి సుబ్బారావు మాట్లాడుతూ కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా విద్యార్థులను ఆకట్టుకునేందుకు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు చేస్తున్న కృషిని కొనియాడారు, నున్న హైస్కూల్ పలు విభాగాలలో అద్భుతంగా రాణిస్తుండటంపై ఆయ హర్షం వ్యక్తం చేశారు. సుమారు ఏడు ఎకరాల సువిశాల స్థలంలో పాఠశాల "కార్పోరేట్–శైలి" వాతావరణాన్ని కలిగి ఉందని వివరించాడు. పాఠశాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా అనేక మంది దాతృత్వవేత్తలు మద్దతు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. జడ్పీహెచ్ఎస్ నున్న కేవలం చదువులోనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక, పాఠ్యేతర కార్యక్రమాల్లో కూడా రాణిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విశాలమైన ఏడు ఎకరాల క్యాంపస్‌లో ఉన్న ఈ పాఠశాల విద్యార్థులకు అనేక రకాల సౌకర్యాలను అందిస్తుందన్నారు. పూర్వ విద్యార్థులు డైనింగ్ హాల్, కిచెన్, సైన్స్ ల్యాబ్ ,సైకిల్ షెడ్‌లను ఏర్పాటు చేయడం ద్వారా గణనీయంగా సహకరిస్తున్నారన్నారు. అదనంగా, రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ బాల బాలికలకు ఆధునిక, పరిశుభ్రమైన అధునాతన మరుగుదొడ్డి సదుపాయాన్ని నిర్మించింది, ఇందులో బాలికలకు ప్రత్యేక విశ్రాంతి గది ఉంది, దీనికి ఆయన ప్రత్యేకంగా దాతలకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌ను పెంపొందించే ఉద్దేశంతో జిల్లాలోనే మొట్టమొదటిగా బ్రోచర్‌ను ముద్రించిన నున్న హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు, టీచింగ్ స్టాఫ్, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ, పూర్వ విద్యార్థుల సహకార ప్రయత్నాలను సుబ్బారావు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్‌రెడ్డి, ప్రథమ సహాయకుడు సూరపనేని రవిప్రసాద్, స్టాఫ్ సెక్రటరీ పట్నాల నాగేశ్వరరావు, ఎస్ఎంసి ఛైర్మన్ జి కుమార్ పాల్గొన్నారు.

# క్యాబినెట్ సమావేశం వివరాలు ఇవే...



**అమరావతి,కలంకౌంటర్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఇ-క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర జల వనరులు,సాంఘిక సంక్షేమం,హెూం,పర్యాటక శాఖల మంత్రులు డా.నిమ్మల రామానాయుడు,డా.డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి, వంగలపూడి అనిత,కందుల దుర్గేశ్ లు మీడియాకు వివరించారు.

**సాంఘిక సంక్షేమం....** సమాజంలో వివిధ ఉప కులాల మధ్య ఏకీకృత మరియు సమానమైన పురోగతి కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల మధ్య ఉప-వర్గీకరణను అమలు చేయటానికి సాంఘిక సంక్షేమ శాఖ చేసిన ముసాయిదా ఆర్డినెన్స్ ప్రతిపాదనకు రాష్ట్ర మండలి ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణను అమలు చేయడానికి చేసిన ప్రతిపాదనకు మంత్రివర్గ సమావేశంలో ఆర్డినెన్స్‌కు ఆమోదం లభించింది. సమాజంలో అన్ని షెడ్యూల్డ్ కులాల వర్గాల ఏకీకృత మరియు సమాన ప్రగతిని నిర్ధారించడమే ఈఆర్డినెన్స్ ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 59 షెడ్యూల్డ్ కులాలను జనాభా,వెనుకబాటు తనం ,సామాజిక సమైక్యతల ఆధారంగా మూడు కేటగిరీలుగా విభజించడం జరిగింది. ఈ మూడు కేటగిరీలకు రిజర్వేషన్ల శాతం క్రింది విధంగా నిర్ణయించబడింది: గ్రూప్-I (12 కులాలు): 1% రిజర్వేషన్ బవురి, చచాటి, చండాల, దండాసి, డొమ్, ఘాసి, గొడగలి, మెహతర్, పాకి, పామిడి, రెల్లి, సాప్రు గ్రూప్-II (18 కులాలు): 6.5% రిజర్వేషన్ అరుంధతీయ, బిందల, చమార్, చంభార్, దక్కల్, ధోర్, గొదారి, గోసంగి, జగ్గాలి, జంబువులు, కొలుపులవండ్లు, మాదిగ, మాదిగ దాసు, మాంగ్, మాంగ్ గరోడి, మాతంగి, సమగార, సింధోలు గ్రూప్-III (29 కులాలు): 7.5% రిజర్వేషన్ ఆది ద్రావిడ, అనముక్, అరయ మాల, అర్వ మాల, బారికి, బ్యాగర, చలవాది, ఎల్లమలవార్, హెూలేయ, హెూలేయ దాసరి, మదాసి కురువ, మహర్, మాల, మాల దాసరి, మాల దాసు, మాల హన్నాయి, మాలజంగం, మాల మస్తి, మాల సాలె, మాల సన్యాసి, మన్నే, ముండల, సంబన్, యాతల, వల్లువన్, ఆది ఆంధ్ర, మస్తి, మిట్టా అయ్యలవార్, పంచమ ఈ ఉపవర్గీకరణ కోసం 200 పాయింట్ల రోస్టర్ వ్యవస్థను అనుసరించడం జరుగుతుంది.ఇది రెండు సైకిల్స్ లో(ఒక్కొక్కటి 1-100 వరకు) పనిచేస్తుంది.ఈ ఆర్డినెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని షెడ్యూల్డ్ కులాల వర్గాలకు విద్య మరియు ఉద్యోగ అవకాశాల్లో సమాన మరియు న్యాయమైన ప్రవేశం లభిస్తుందని దీని ద్వారా రాజ్యాంగ లక్ష్యాలను సాధించి సామూహిక అభివృద్ధిని నిర్ధారించగలమని ప్రభుత్వం భావిస్తోంది.ఈ ఆర్డినెన్స్ రాష్ట్రంలోని 26 జిల్లాల్లో అమల్లోకి వస్తుంది.

**2.పరిశ్రమలు & వాణిజ్యం:** వివిధ పరిశ్రమలు మరియు ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమల పెట్టుబడి ప్రతిపాదనలకు అనుగుణంగా 10.04.2025న జరిగిన SIPB సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదం కోసం ప్రతిపాదన, వాటికి అవసరమైన భూముల కేటాయింపు, సక్రమంగా ఆమోదించడం,మౌలిక వసతులను కల్పించడం ,సంబంధిత విధి విధానాల ప్రకారం ప్రోత్సాహకాల ప్రత్యేక ప్యాకేజీని విస్తరించడం వంటి అంశాలపై పరిశ్రమలు, వాణిజ్య శాఖ చేసిన ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదించింది. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ (SIPB) జులై 2024 నుండి ఐదుసార్లు సమావేశమై రాష్ట్రంలో వ్యాపారనుగుణ వాతావరణ వేగాన్ని పెంచడానికి రాష్ట్రం యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తోంది.ఇప్పటివరకు, SIPB ద్వారా 4.23 లక్షలకు పైగా ఉద్యోగాల కల్పన లక్ష్యంతో రూ. 4.62 లక్షల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను ఆమోదించింది.

**పరిశ్రమలు & వాణిజ్యం (గనులు).....** ఒప్పందం సమయంలో పనిచేయని కాలానికి పరిహారం చెల్లించడానికి ఎటువంటి అదనపు చెల్లింపు అవసరం లేకుండా ఏడు పూర్వ జిల్లాల (శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి, గుంటూరు,చిత్తూరు,కడప,అనంతపురం)సీనరేజ్ ఫీజు వసూలు కాంట్రాక్టుల కాంట్రాక్ట్ వ్యవధిని పొడిగించడానికి ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ చిన్న ఖనిజాల విధానం 2025 ను మంత్రివర్గ సమావేశంలో ఆమోదించారు.ఈ విధానం ద్వారా రాష్ట్రంలో ఖనిజ ఉత్పత్తులు పెరగడం,పెట్టుబడి దారులను ఆకర్షించడం, కార్యకలాపాలను పెంచడం,సుస్థిర గణన పద్ధతులను ప్రోత్సహించడం,అను-సరణను సరళీకరించడం,పాత సమస్యలను పరిష్కరించడం, పారదర్శక సాంకేతిక నియంత్రణను అమలు చేయడం ,రాష్ట్ర ఖజానాకు నిశ్చితమైన ఖనిజ ఆదాయాన్ని నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది.

**పరిశ్రమలు & వాణిజ్యం.....** GO Ms No.49, 50 & 51ల ద్వారా పరిశ్రమలు,వాణిజ్య శాఖ 09.04.2025 లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను ధృవీకరించుటకు ఆమోదం కోసం ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.ఈ నిర్ణయం వల్ల పరిశ్రమలు వాణిజ్యం (ఎం-III) శాఖ APMDC యొక్క ఆర్థిక బలం మరియు క్రెడిట్ ను మెరుగుపర్చుతుంది.అలాగే రూ.9,000 కోట్ల బాండ్లను జారీ చేయడానికి అనుమతించే ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది. ఈ ప్రతిపాదన ప్రకారం APMDC ను "పబ్లిక్" కంపెనీగా మార్చడం,ప్రస్తుత వాటాదారులకు అదనంగా నలుగురు అధికారులను వాటాదారులుగా నియమించడం కంపెనీ మెమొరాండం, ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌లో అవసరమైన మార్పులు చేయడం వంటి చర్యలు చేపట్టబడతాయి.ఈ చర్యల వలన APMDC ఆర్థిక స్థితి బలోపేతమై, మెరుగైన సేవలు అందించగలదు.

**ఐటిఇ అండ్ సి ....** విశాఖపట్నంలోని ఐటి హిల్ నం.3లో రూ.1,370 కోట్ల పెట్టుబడితో ఐటి క్యాంపస్ ఏర్పాటు కోసం 12,000 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లిమిటెడ్‌కి మొత్తం 21.16 ఎకరాల భూమి కేటాయింపునకు ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అదే విధంగా విజయనగరంలో మహామాయ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ద్వారా సమగ్ర ఉక్కు ప్లాంట్ విస్తరణ , శ్రీసిటీ తిరుపతిలో ప్రొటేరియల్ లిమిటెడ్ ద్వారా అమోర్ఫస్ మెటల్ తయారీ సదుపాయం ఏర్పాటు,విశాఖపట్నంలో అర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా డేటా సెంటర్ మరియు ఐటి కార్యాలయ స్థలం మరియు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) ద్వారా కొత్త ఐటి క్యాంపస్ కోసం చేసిన ప్రతిపాదనలకు మంత్రివర్గ ఆమోదం లభించింది.

**ఐటిఇ అండ్ సి. ...** విశాఖపట్నంలోని హిల్ నం.3 (SEZ) లోని IT పార్క్‌లో 3.5 ఎకరాల భూమిని M/s URSA క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి ప్రస్తుతం అమలులో ఉన్న నియమాల ప్రకారం కేటాయింపు కోసం ప్రతిపాదన మరియు IP కాపులుప్పాడలో 56.36 ఎకరాల భూమిని M/s URSA క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి ప్రస్తుతం అమలులో ఉన్న నియమ నిబంధనల ప్రకారం కేటాయించెందుకు చేసిన ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది.

**పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ...** సీఆర్డీఏ పరిధికి సంబంధించిన రెండు (2) పనులకు L1 బిడ్లను ఆమోదించడానికి APCRDA కమిషనర్‌కు అధికారం ఇచ్చే ప్రతిపాదన,అంటే (a) శాసనసభ భవనం (రూ.617.33 కోట్లు)బీ (b) హైకోర్టు భవనం (రూ.786.05 కోట్లు), ఈ పనులను L1 బిడ్డర్లకు అప్పగించడానికి LOA జారీ చేయడం మరియు APCRDA అథారిటీ వారి తీర్మానం నెం.527/2025 &28/2025 ద్వారా ఆమోదించిన నిర్ణయాలను అమలు చేయడానికి చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ....** రాష్ట్రంలో డేటా-ఆధారిత ప్రణాళిక & సామర్థ్య నిర్మాణం ద్వారా వాతావరణ గవర్నెన్స్ మెకానిజమ్‌లను బలోపేతం చేయడానికి మరియు వాతావరణ కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయడానికి సిటీ ఇన్వెస్ట్‌మెంట్స్ టు ఇన్నోవేట్,ఇంటిగ్రేట్ అండ్ సస్టైన్ (CITIIS) 2.0 కార్యక్రమం కింద నగరాల కోసం రాష్ట్ర వాతావరణ కేంద్రం (S-C3) ఏర్పాటుకు ఆమోదం కోసం ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**ఇంధన శాఖ...** APCPDCL పరిధిలోని మూడు పాత జిల్లాల్లో మిగిలిన 199 కు సంబంధించిన 11 కేవీ మిశ్రమ వ్యవసాయ ఫీడర్ల విభజన పనులను చేపట్టడానికి మంజూరు చేసిన సవివర ప్రాజెక్ట్ నివేదికలు (DPRs) ను ఆమోదించడానికి మరియు ఆర్డీఎస్ఎస్ కింద పనులు చేపట్టడానికి చేసిన ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**ఇంధన శాఖ...** M/s ఒరిస్సా పవర్ కన్సార్టియం లిమిటెడ్‌కి రెండు ప్రాజెక్టులు అనగా బలిమేల (చిత్రకొండ) ఆనకట్ట పవర్ హౌస్ (2x30 MW) , జాలాపుట్ డ్యామ్ పవర్ హౌస్ (3x6MW) కేటాయింపునకు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. 11.ఇంధన శాఖ. AP ఏకీకృత స్వచ్ఛ ఇంధన విధానం 2024 కింద కర్నూలు జిల్లాలోని అస్పారిలో 88 %వీఔ% పవన విద్యుత్ ప్రాజెక్టును స్థాపించడానికి M/s. JSW నియో ఎనర్జీ లిమిటెడ్ అభ్యర్థనపై చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించింది.

**ఇంధన శాఖ...** అనంతపురము జిల్లాలోని గుత్తి మరియు పామిడి మండలాల్లోని గ్రామాల్లో 540 %వీఔ ాజ/753.30 వీఔజూ ణజ% సౌర విద్యుత్ ప్రాజెక్టులను స్థాపించడానికి %వీ/ం%.రిన్యూ విక్రమ్ శక్తి ప్రైవేట్ లిమిటెడ్ అభ్యర్థనపై చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. ఇంధన శాఖ.. శ్రీ సత్య సాయి జిల్లాలోని మడకశిర మండలంలోని హారేసముద్రం, బుల్లసముద్రం,ఉప్పర్లపల్లి,ఎర్రబొమ్మనహల్లి,కల్లుమర్రి , మనూరు ,సమీప గ్రామాలలో 2000 %వీఔ ాజ/2500 వీఔజూ ణజ% సౌర విద్యుత్ ప్రాజెక్టును %దీజూూ% తో పాటు స్థాపించడానికి %వీ/ం%. చింత గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ అభ్యర్థనపై చేసిన ప్రతిపాదనను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. ఇంధన శాఖ... %ూ్రా% ఏకీకృత స్వచ్ఛ ఇంధన విధానం 2024 కింద తిరుపతి జిల్లాలోని చిల్లకూరు మండలంలోని తమ్మినపట్నం,తూర్పు కనుపూరు మరియు వెల్లపాలెం గ్రామాలలో మరియు కోట మండలంలోని కర్లపూడి , సిద్ధవరం గ్రామాలలో 700 %వీఔ ాజ/ 875 వీఔజూ ణజ% సౌర విద్యుత్ ప్రాజెక్టును %దీజూూ% తో పాటు స్థాపించడానికి %వీ/ం%.చింత గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ అభ్యర్థనపై చేసిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

**రెవెన్యూ...** గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలంలోని నడింపాలెం గ్రామంలో గల సర్వే నంబర్ 110-02 లోని 6.35ఎకరాల భూమిని ఉచితంగా(లేదా) నామమాత్రపు లీజు ప్రాతిపదికన ప్రజా ప్రయోజనాల కోసం ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (%జుూ×జ%) కి 100 పడకల %జుూ×జ% ఆసుపత్రి మరియు సిబ్బంది నివాసాల నిర్మాణం కోసం కేటాయించేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

## హెూంగార్డ్సుకు కో-ఆపరేటివ్ వ్యక్తిగత రుణాల పరిమితిని రూ.1 లక్షకు పెంచిన జిల్లా ఎస్పీ




**విజయనగరం,కలంకౌంటర్ :** విజయనగరం జిల్లా పోలీసుశాఖలో పని చేస్తున్న హెూంగార్డ్సు కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వ సభ్యుల సమావేశం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - పోలీసు సిబ్బంది సంక్షేమంతోపాటు హెూంగార్డు సంక్షేమానికి కూడా చర్యలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా హెూంగార్డ్సు ఆర్థిక అవసరాలను తీర్చుకొనేందుకు గాను హెూంగార్డు కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేయబడిందన్నారు. తక్కువ వడ్డీతో కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా రుణాలను మంజూరు చేసి, వారి ఆర్థిక అవసరాలకు అండగా హెూంగార్డ్సు కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ నిలుస్తుందన్నారు. ఈ రుణాలతో హెూంగార్డ్సు పిల్లల చదువులు, వివాహాలు, గృహ నిర్మాణాలు, ఇంటి రిపేర్లు, అత్యవసర వైద్య ఖర్చులు మరియు ఇతర ఆర్థిక అవసరాలను తీర్చుకోగలుగుతున్నారన్నారు. ఈ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా 2023-24 సంవత్సరంకు వచ్చిన ఆదాయ, వ్యయాలను, పోలీసు సంక్షేమానికి తీసుకున్న చర్యలను సొసైటీ సభ్యులకు హెూంగార్డ్సు కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సెక్రటరీ ఎం.సుశీల సభ్యులకు వివరించారన్నారు. హెూంగార్డ్సు తీసుకున్న సభ్యత్వం, సర్వీసు ఆధారంగా తక్కువ వడ్డీకే వ్యక్తిగత రుణాలను మంజూరు చేస్తున్నామన్నారు. హెూంగార్డ్సు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా అందిస్తున్న వ్యక్తిగత రుణాలను రూ.75,000/- నుండి రూ. 1 లక్ష రూపాయలకు, వ్యక్తిగత లేదా పిల్లల వివాహాలకు ఇప్పటి వరకు మంజూరు చేస్తున్న రుణాల పరిమితిని రూ.1 లక్ష నుండి రూ.2 లక్షలకు పెంచుతున్నామన్నారు. అదేవిధంగా రుణాలపై ఇంత వరకు విధిస్తున్న 6 శాతం వడ్డీని 4.08 శాతంకు తగ్గిస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వ సభ్య సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు హెూంగార్డ్సు సంక్షేమానికి ఎంతో మేలు చేయనున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో సొసైటీని మరింత అభివృద్ధి, ప్రగతి పథం వైపు నడిపించేందుకు సభ్యుల నుండి సలహాలను, సూచనలను స్వీకరించినట్లుగా, ప్రతీ మాసం సొసైటీ సెక్రటరీ, డైరెక్టర్లుతో సమావేశం నిర్వహించి, ముఖ్యమైన విషయాలను చర్చించి, నిర్ణయాలు చేపడతున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) పి.సౌమ్యలత, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కె. చౌదరి, ఆర్ఎస్ఐ ఎన్. గోపాల నాయుడు, ఇతర పోలీసు అధికారులు, కో-ఆపరేటివ్ సెక్రటరీ ఎం.స-ుశీల, ఎం. నీలకంతం నాయుడు, డైరెక్టర్లు శంకరరావు, గోపాలరావు, పి.రమణ, వి.మహేశ్వరరావు, పి.బంగారురాజు ,హెూంగార్డు పాల్గొన్నారు.

## నాటక రంగంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా కందుకూరి పురస్కారాలు - రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్



**అమరావతి,కలంకౌంటర్ :** ఏప్రిల్ 16వ తేదీన ప్రముఖ రచయిత, సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు 177వ జయంతిని పురస్కరించుకొని నిర్వహించుకునే తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో ముగ్గురికి కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారం మరియు 26 జిల్లాలకు గానూ జిల్లా స్థాయిలో 107 మంది ప్రతిభ గల నాటక రంగ కళాకారులు, సాంకేతిక నిపుణులకు కందుకూరి విశిష్ట పురస్కారాలను అందిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటక, సినీ రచయిత డాఎబుర్రా సాయి మాధవ్ ఛైర్మన్ గా 11 మంది నాటక రంగ ప్రముఖులతో నియమించిన ఎంపిక కమిటీ ఈ మేరకు పురస్కార గ్రహీతలను పారదర్శకంగా ఎంపిక చేసిందన్నారు. నాటక రంగంలో కృషి చేసిన వారికి రాష్ట్రస్థాయిలో కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారంతో పాటు లక్ష రూపాయల నగదు, జిల్లా స్థాయిలో ఎంపికైన వారికి కందుకూరి విశిష్ట పురస్కారంతో పాటు రూ. 10 వేల నగదును ఏప్రిల్ 16న సాయంత్రం 6 గం.లకు విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో అందించనున్నామన్నారు. కళా, నాటక రంగాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని ప్రతిష్మాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రకటనలో పేర్కొన్నారు. కళాకారులు, నాటకరంగ ప్రముఖులు, సాంకేతిక నిపుణులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని వెల్లడించారు.

## పడమటపల్లె లో జన్మించి...ప్రజల హృదయాల్లో నిలిచిన అమరజీవి






హరిజనులకు ఆలయ ప్రవేశం కల్పించాలని నెల్లూరులో అమరజీవి పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష చేసిన చిత్రం

**ప్రకాశం జిల్లా,కలంకౌంటర్ :** పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న నేటి ప్రకాశం అప్పుడు నెల్లూరు జిల్లా పెద్ద చెర్లోపల్లి మండలం పడమటి పల్లి గ్రామంలో గురవయ్య మహాలక్ష్మ దంపతులకు జన్మించారు. మద్రాసు, జార్జిటౌన్, అణ్ణాపిళ్ళై వీధిలోని 165వ నంబరు ఇంటిలో అమరజీవి నివాసం ఉండేవాడు. వారి పూర్వీకులది ప్రస్తుత ప్రకాశం జిల్లా లోని కనిగిరి ప్రాంతంలోని పడమటిపల్లె గ్రామం.(అప్పట్లో ప్రకాశం జిల్లా ఏర్పడలేదు. కనిగిరి,పడమటిపల్లె నెల్లూరు జిల్లా లో ఉండేవి.) ఇరవై యేళ్ళ వరకు శ్రీరాములు విద్యాభ్యాసం మద్రాసు లోనే జరిగింది. తరువాత బొంబాయిలో శానిటరీ ఇంజనీరింగు చదివాడు. తరువాత "గ్రేట్ ఇండియన్ పెనిన్సులర్ రైల్వే"లో చేరి దాదాపు నాలుగేళ్ళు అక్కడ ఉద్యోగం చేసాడు. అతని జీతం నెలకు 250 రూపాయలు.1928లో వారికి కలిగిన బిడ్డ చనిపోయాడు. తరువాత కొద్ది రోజులకే అతని భార్య కూడా చనిపోయింది. 25 యేండ్ల వయసు కలిగిన శ్రీరాములు జీవిత సుఖాలపై విరక్తి చెంది ఉద్యోగానికి రాజీనామా చేసాడు. ఆస్తిపాస్తులను తల్లికి, అన్నదమ్ములకు పంచిపెట్టి, గాంధీజీ అనుయాయిగా సబర్మతి ఆశ్రమం చేరాడు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నాడు. ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం మారేళ్ల గ్రామంలో పొట్టి శ్రీరాములు మేనమామ ఇంట్లో కొన్ని రోజులు ఉండి అక్కడ ఒక ఆయుర్వేద హాస్పిటల్ ను నిర్మించాడు. తొలుత మారేళ్ల గ్రామంలో మూడు రోజులు నిరాహారదీక్ష చేసి అక్కడి గ్రామ ప్రజల చేత మద్యపానం మాన్పించి ప్రమాణం చేయించారు. తరువాత జువ్వలదిన్నెలో కొన్ని రోజుల నివాసం ఉన్నారు. గుడివాడ దగ్గర అంగలూరు గ్రామంలో మహాత్మా గాంధీజీ ఆశ్రమంలో కొన్ని రోజులు ఉన్నారు. నెల్లూరులో నివాసం ఉండేటప్పుడు హరిజనులకు ఆలయ ప్రవేశం కల్పించాలని నిరాహార దీక్ష చేసి హరిజనులకు ఆలయ ప్రవేశం కల్పించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు తన ఆశయాలను స్లోగన్ల రూపంలో అట్ట మీద రాసుకుని మెడలో వేసుకుని తిరుగుతుంటే అతనిని పిచ్చివాడని అన్నారు. ఆ పిచ్చివాడే ఆంధ్ర రాష్ట్రాన్ని తీసుకొని వచ్చిన ఆంధ్ర రాష్ట్ర పితామహుడు అమరజీవి పొట్టి శ్రీరాములు.మద్రాసు మైలాపూరు, రాయపేట హైరోడ్డులో శ్రీరాములు అమరజీవియైన 126 నంబరు ఇంటిని ఆయన స్మృతి చిహ్నంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాపాడుతున్నది. ఈ మహనీయుని జ్ఞాపకార్థం రాష్ట్రప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం స్థాపించింది. నెల్లూరు జిల్లా పేరును 2008లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మార్చారు.

## రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన తిరుపతమ్మను అభినందించిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట, కలంకౌంటర్ :** కృష్ణ జిల్లా గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం నందు ఈనెల ఏప్రియల్ 11, 12, 13 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జగ్గయ్యపేట పట్టణం చెరువు బజారునకు చెందిన ముద్దా శ్రీనివాసరావు, కొండమ్మ దంపతుల రెండవ కుమార్తె తిరుపతమ్మ పవర్ లిఫ్టింగ్ జూనియర్ 63 కేజీల కేటగిరి విభాగంలో గోల్డ్ మెడల్, స్ట్రాంగ్ ఉమెన్ టైటిల్ కైవసం చేసుకుంది. అదేవిధంగా పవర్ లిఫ్టింగ్ సీనియర్ 63 కేజీల కేటగిరి విభాగంలో గోల్డ్ మెడల్, స్ట్రాంగ్ ఉమెన్ టైటిల్ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా తిరుపతమ్మ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసింది.ఈ సందర్భం గా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తిరుపతమ్మను శాలువాతో సత్కరించి, మెడల్స్ వేసి అభినందిం చారు. ఈ కార్యక్రమంలో బొగ్గవరపు రాజా, కర్రి చిన్న, గాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత





**అమరావతి,కలంకౌంటర్ :** వెనుకబడిన తరగతుల అభ్యున్నతే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని, గతంలో ఎన్నడూ లేనంతగా బీసీల సంక్షేమానికి నిధులు కేటాయించారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఎన్నికల్లో బీసీలకిచ్చిన ప్రతి హామీని నెరవేరేస్తున్నామని, ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బీసీ కులాలకు చెందిన వివిధ కార్పొరేషన్ల చైర్మన్లతో మంత్రి సవిత మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల మేలుకు సీఎం చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుంచి బీసీ కులాల అభ్యున్నతికి నిధులు కేటాయిస్తూ వస్తున్నారన్నారు. 2024-25 బడ్జెట్లో ఏపీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బీసీలకు రూ.39,007 కోట్లు, 2025-26 బడ్జెట్ లో బీసీలకు రూ.48 వేల కోట్లు కేటాయించారన్నారు. ఒకవైపు సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే మరోవైపు అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున చేపట్టారన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయా కార్పొరేషన్ల చైర్మన్లకు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందజేయాల్సిన బాధ్యత మీదేనంటే మంత్రి సవిత స్పష్టంచేశారు.. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచారన్నారు. ఇసుకతో పాటు మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. త్వరలో తల్లికి వందనం, రైతు భరోసా పథకాలను కూడా అమలు చేయ-బోతున్నామన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఏడాదికి రూ.15 వేలు అందజేస్తామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు అందజేయనున్నామన్నారు. చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు రూ.20 వేలు అందజేయబోతున్నామన్నారు. చేనేతలకు అందజేసే పథకాలపైనా నేతన్నలకు వివరించాలన్నారు. బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొస్తున్నామన్నారు. చట్టసభల్లో బీసీలకు 33 శాతం మేర సీట్లు కేటాయింపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపామన్నారు. నామినేటెడ్, స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు.

**సమస్యల పరిష్కారానికి కృషి..** ఈ సందర్భంగా ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు పలు సమస్యలను మంత్రి సవిత దృష్టికి తీసుకొచ్చారు. ఈ మేరకు మంత్రికి వినతిపత్రమందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తన స్థాయిలో సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపుతానని భరోసా ఇచ్చారు. మరికొన్ని సమస్యలను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో కార్పొరేషన్లు కేవలం ప్రకటనలకు, వైసీపీ నాయకులకు రాజకీయ ఉపాధి కల్పనకే పరిమితమయ్యాయన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రాకతో బీసీ కార్పొరేషన్లకు పూర్వవైభవం వచ్చిందని మంత్రి సవిత వెల్లడించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు నందం అబద్ధయ్య, వీరంకి వెంకట గురుమూర్తి, దూండి రాకేశ్, పి.విజయకుమార్, సదాశివం, ఆర్కే నాయుడు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.


అమరజీవి త్యాగాన్ని స్మరించుకుంటూ
జయంతి ఉత్సవాలు నేడే ప్రారంభోత్సవం
భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడు,
అమరజీవి త్యాగాన్ని స్మరించుకుంటూ...
రాష్ట్ర ప్రభుత్వం - అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్
సంయుక్త ఆధ్వర్యంలో...
అమరజీవి పొట్టి శ్రీరాములు గారి
125వ జయంతి ఉత్సవాలు
ప్రారంభోత్సవం సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ..
ఏడాది పాటు అమరజీవి జయంతి ఉత్సవాలు నిర్వహించే
బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అభినందనలతో....
తేది : ది.16-04-2025
బుధవారము
ఉదయం 10.00 గం॥లకు జరుగును
వేదిక : MBR కళ్యాణ మండపము
కందుకూరు రోడ్డు, కనిగిరి
వక్కలగడ్డ సురేష్
కోశాధికారి
ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం
మార్కాపురం


అమరజీవి త్యాగాన్ని స్మరించుకుంటూ
జయంతి ఉత్సవాలు నేడే ప్రారంభోత్సవం
భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడు,
అమరజీవి త్యాగాన్ని స్మరించుకుంటూ...
రాష్ట్ర ప్రభుత్వం - అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్
సంయుక్త ఆధ్వర్యంలో...
అమరజీవి పొట్టి శ్రీరాములు గారి
125వ జయంతి ఉత్సవాలు
ప్రారంభోత్సవం సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ..
ఏడాది పాటు అమరజీవి జయంతి ఉత్సవాలు నిర్వహించే
బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అభినందనలతో....
తేది : ది.16-04-2025
బుధవారము
ఉదయం 10.00 గం॥లకు జరుగును
వేదిక : MBR కళ్యాణ మండపము
కందుకూరు రోడ్డు, కనిగిరి
పందిటి హరీష్
పట్టణ తెలుగు యువత అధ్యక్షులు
పామూరు


అమరజీవి త్యాగాన్ని స్మరించుకుంటూ
జయంతి ఉత్సవాలు నేడే ప్రారంభోత్సవం
భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడు,
అమరజీవి త్యాగాన్ని స్మరించుకుంటూ...
రాష్ట్ర ప్రభుత్వం - అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్
సంయుక్త ఆధ్వర్యంలో...
అమరజీవి పొట్టి శ్రీరాములు గారి
125వ జయంతి ఉత్సవాలు
ప్రారంభోత్సవం సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ..
ఏడాది పాటు అమరజీవి జయంతి ఉత్సవాలు నిర్వహించే
బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అభినందనలతో....
తేది : ది.16-04-2025
బుధవారము
ఉదయం 10.00 గం॥లకు జరుగును
వేదిక : MBR కళ్యాణ మండపము
కందుకూరు రోడ్డు, కనిగిరి
కొలిపర్తి మారుతి కుమార్
ప్రకాశం జిల్లా
యువజన సంఘం అధ్యక్షులు
కనిగిరి


అమరజీవి త్యాగాన్ని స్మరించుకుంటూ
జయంతి ఉత్సవాలు నేడే ప్రారంభోత్సవం
భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడు, అమరజీవి త్యాగాన్ని స్మరించుకుంటూ...రాష్ట్ర ప్రభుత్వం - అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో...
అమరజీవి పొట్టిశ్రీరాములు గారి 125వ జయంతి ఉత్సవాలు ప్రారంభోత్సవం సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ...
ఏడాది పాటు అమరజీవి జయంతి ఉత్సవాలు నిర్వహించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి
అభినందనలతో...
తేది : ది.16-04-2025 బుధవారము
ఉదయం 10.00 గం॥లకు జరుగును
వేదిక : MBR కళ్యాణ మండపము
కందుకూరు రోడ్డు, కనిగిరి
తాతా ప్రసాద్
ప్రెసిడెంట్
ఒంగోలు గోల్డ్ మార్చంట్స్ అసోసియేషన్.
Ex. Political వైస్ - ఛైర్మన్
ఏపి ఆర్యవైశ్య మహాసభ
ఆకుతోట చంద్ర
టిడిపి నాయకులు
ఒంగోలు




Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com